www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 29 ఏప్రిల్ 2025

ఐటిఐలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

జిల్లాలో గల ప్రభుత్వ, ప్రయివేటు ఐటిఐలలో 2025-26 సంవత్సరానికి మొదటి విడత అడ్మిషన్స్ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ ఐటిఐల జిల్లా కన్వీనర్, ప్రిన్సిపల్ ఎల్ఆర్ఆర్.కృష్ణన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన, ఇంటర్మీడియట్ ఫెయిల్ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అభ్యర్థులు అన్ని ధ్రువ పత్రములతో www.iti.ap.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 28 నుంచి మే 24లోపు దరఖాస్తు చేసుకుని తగిన రసీదు పొందాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మే 24 నుంచి మే 26 సాయంత్రం 5గంటల వరకూ రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ ఐటిఐలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఉంటుందన్నారు. వివరాలకు రాజమండ్రి ప్రభుత్వ ఐటిఐలో సంప్రదించాలన్నారు.

మెగా దగా

- డిఎస్‌సి పరీక్ష అర్హతలకు కొర్రీలు
- ఇంటర్, డిగ్రీలో 50 శాతం పీజీలో 55 శాతం మార్కుల నిబంధన
- ఎపిపిఎస్‌సి పరీక్షల సమయంలోనే డిఎస్‌సి పరీక్షల నిర్వహణ
- డిఎస్‌సికి దూరమయ్యే ప్రమాదం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

మెగా డిఎస్‌సి నోటిఫికేషన్‌లో అర్హతలకు కొర్రీలు పెట్టడంతో అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. ఎన్నాళ్లుగానో డిఎస్‌సి కోసం ఎదురు చూస్తున్న అభ్యర్థుల ఆశలపై రాష్ట్ర ప్రభుత్వం నీళ్లు కుమ్మరించింది. డిఎస్‌సి పరీక్షలను పోటీలేక పోస్టుల సంఖ్యను తగ్గించాలని కుతంత్రంతో కొత్త కొత్త నిబంధనలతోపాటు ఎపిపిఎస్‌సి పరీక్షలు జరిగే సమయంలోనే షెడ్యూల్ ప్రకటించడంతో విమర్శలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. డిఎస్‌సి నోటిఫికేషన్ రెండుసార్లు వాయిదా వేసిన టిడిపి ప్రభుత్వం ఎట్టకేలకు షెడ్యూల్‌ను ఇటీవల ప్రకటించింది. జిల్లాలో 1,241 పోస్టులు ఉండగా, సుమారు 50 వేల మందికి పైగా అభ్యర్థులు పోటీ పడుతున్నారు. మరోవైపు ఒకే సమయంలో డిఎస్‌సి, ఎపిపిఎస్‌సి పరీక్షలు జరుగనున్నాయి. ఎపిపిఎస్‌సి పరీక్షలు జూన్ 16 నుంచి 28వరకూ జరుగుతాయని షెడ్యూల్ ప్రకటించారు. ఎపిపిఎస్‌సి పరీక్షల ద్వారా పాలిటెక్నిక్, జూనియర్ అధ్యాపకులు, డిగ్రీ కళాశాల అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయనున్నారు. తాజాగా డిఎస్‌సి పరీక్షలు జూన్ 6వ తేదీ నుంచి జూలై 6వ తేదీ వరకు నిర్వ హించనున్నట్లు ప్రభుత్వం షెడ్యూలు విడుదల చేసింది.

ఎపిపిఎస్‌సి పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులే డిఎస్‌సి పరీక్షకు కూడా ఎక్కువ సంఖ్యలో హాజరవుతున్నారు. రెండు పరీక్షలను ఏక కాలంలో నిర్వహించడం వెనుక పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల సంఖ్యను తగ్గించే కుట్ర దాగి ఉందని నిరుద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క డిఎస్‌సి పరీక్షల్లో నిబంధనలపై పలువురు అభ్యర్థులు ఆగ్రహంతో ఉన్నారు. ఎస్‌జిడి పోస్టులకు ఇంటర్‌లో 50 శాతం మార్కులు, స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు డిగ్రీలో 50 శాతం, పిజిటి పోస్టులకు పీజీలో 55 శాతం మార్కులు ఉండాలనే నిబంధన పెట్టారు. ఈ నిబంధనలతో సగానికి పైగా అభ్యర్థులు డిఎస్‌సి పరీక్ష రాసే అర్హత కోల్పోతారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బిఇడిలో చేరే సమయంలో డిగ్రీలో 40 శాతం మార్కులు అర్హతగా ఉంటే డిఎస్‌సి పరీక్షకు 50 శాతం అర్హత మార్కులు పెట్టడమేమిటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్కూల్ అసిస్టెంట్ సంగతి ఇంటర్ సిలబస్ పరీక్ష నిర్వహించనున్నారు. అభ్యర్థులకు ప్రస్తుత ఇంటర్ సిలబస్‌పై అవగాహన లేదు. గతంలో పదో తరగతి వరకు ఉన్న సిలబస్‌లోనే పరీక్ష నిర్వహించే వారు. డిఎస్‌సి పరీక్షలను నెల రోజుల పాటు ఆన్‌లైన్‌లో నిర్వహించనున్నారు. భారీ సంఖ్యలో హాజరుకానున్న డిఎస్‌సి పరీక్షకు అన్ని కంప్యూటర్లను ఎక్కడి నుంచి తెస్తారని ప్రశ్నిస్తున్నారు. 2018లో టిడిపి హయాంలో నిర్వహించిన డిఎస్‌సి పరీక్షకు తగిన కంప్యూటర్లు లేకపోవడంతో ఎక్కువ మంది అభ్యర్థులకు పొరుగు రాష్ట్రాలైన చెన్నయి, ఒడిశా, తెలంగాణ, కర్ణాటకలో సెంటర్లు కేటాయించారు. ఈ నేపథ్యంలో అప్పటికి వెళ్లలేక కొందరు అభ్యర్థులు పరీక్ష రాయకుండా ఆగిపోయారు. గత అనుభవాల నుంచి పాఠాలు తీసుకుని ప్రభుత్వం ఉద్యోగార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ వ్యక్తమవుతోంది.

ఉమ్మడి జిల్లాలో ఖాళీల వివరాలు

ఎస్‌జిటి	423
ఎస్ఎ తెలుగు	65
ఎస్ఎ హిందీ	78
ఎస్ఎ ఇంగ్లీష్	95
ఎస్ఎ గణితం	64
ఎస్ఎ పిఎస్	71
ఎస్ఎ బయాలజీ	108
ఎస్ఎ సోషల్	132
ఎస్ఎ పిఈడి	210
మొత్తం	1241

నిబంధనలు సడలించాలి

డిఎస్‌సి పరీక్షలో అర్హతలకు సంబంధించిన నిబంధనలను సడలించాలి. ఎన్నో ఏళ్లుగా డిఎస్‌సి కోసం ఎదురు చూస్తున్న నాలాంటి వారికి ఈ నిబంధనలు అడ్డంకిగా మారాయి. దీని వల్ల చాలా మంది అర్హతను కోల్పోతారు. బిఇడికి ఉన్న అర్హతను కాదని డిఎస్‌సికి మరో అర్హతలను నిర్ణయించడం సరికాదు. మార్కుల నిబంధనను సడలించాలి.

- యు.శాంతి సరస్వతి, రాజమహేంద్రవరం

పరీక్షల తేదీలను మార్చాలి

డిఎస్‌సి పరీక్షల సమయంలోనే ఎపిపిఎస్‌సి పరీక్షలు జరిగే అవకాశం ఉంది. ఇప్పటికే ఎపిపిఎస్‌సి షెడ్యూలు ప్రకటించింది. ఆ సమయంలోనే డిఎస్‌సి పరీక్షను నిర్వహించడం తగదు. విద్యార్థులు రెండింటిలో ఒక పరీక్షను వదులుకోవాల్సిన పరిస్థితి. ప్రభుత్వ పునః పరిశీలన చేయాలి. అభ్యర్థులందరికీ న్యాయం చేయాలి.

- జి.సంధ్య, జేగురుపాడు, కడియం మండలం

కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న సిఐటియు, ప్రజా సంఘాల నాయకులు

పహల్గామ్ ఘటనపై నిరసన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జమ్మూకాశ్మీర్ అనంత్ నాగ్ జిల్లా పహల్గామ్‌లో ఉగ్రదాడికి వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో కొవ్వొతులతో శ్యామలాసెంటర్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్ మాట్లాడారు. పర్యాటకులను లక్ష్యంగా చేసుకొని ఉగ్రవాదులు చేసిన దాడిలో 28 మంది మృతి చెందడం, 12మంది తీవ్రంగా గాయపడిన సంఘటన దారుణమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. కాశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో నిర్మూలించామని చెప్పే మోడీ ప్రభుత్వం ఈ ఘటనపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అక్కడ ప్రజానీకం తుపాకి నీడనే బిక్కు బిక్కు మంటూ జీవిస్తుందన్నారు. సైన్యంలో 1.80 లక్షల పోస్టులను భర్తీ చేయకపోవడాన్ని తీవ్రంగా విమర్శించారు. దేశ రక్షణకు సంబంధించి ప్రాణాలు పణంగా పెట్టి సరిహద్దులో కాపల ఉండే సైనికులను అగ్నిపథ్ లాంటి నాలుగు సంవత్సరాలు కాంట్రాక్టు పద్ధతిలో నియమించడాన్ని తక్షణమే రద్దు చేయాలన్నారు. శాశ్వత పద్ధతిలో నియామకం జరపాలని, తద్వారా దేశ రక్షణ వ్యవస్థను పటిష్టపరచాలని డిమాండ్ చేశారు. మతాలకతీతంగా దాడికి గురైన వారిని రక్షించి అశ్రయం కల్పించిన వారిపై మత విద్వేషాలు జరిపే కుట్రలు విస్మరించాలని హితవు పలికారు. దీన్ని కూడా ముస్లిం వ్యతిరేక నీచ ప్రచారం కోసం వాడుకుని రాజకీయ పబ్బం గడుపుకుంటారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.పవన్, నాయకులు ఎస్ఎస్.మూర్తి, కర్రి రామకృష్ణ, బి.పూర్ణిమరాజు, శ్రీను, మహిళా సంఘం నాయకులు పి.తులసి, బి.సుధ, డివైఎఫ్ఐ నాయకులు వి.రాంబాబు, టి.రాజేష్, ఎస్ఎఫ్ ఐ నాయకులు జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

తాళ్లపూడి : పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ తాళ్లపూడిలో సోమవారం ముస్లిములు శాంతి ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని మసీదు నుంచి పాత సినిమా హాల్ సెంటర్, మార్కెట్, గాంధీ బొమ్మ సెంటర్ మీదుగా తాళ్లపూడి బస్టాండ్ సెంటర్ వరకు ఈ ర్యాలీ సాగంది. తాళ్లపూడి ముస్లిం కమిటీ, ఐడియల్ యూత్ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో రాష్ట్ర నూర్ భాషా బిసి సాధికార సమితి కన్వీనర్ షేక్ సుభాన్, మసీదు గౌరవాధ్యక్షులు రఫీ మాట్లాడుతూ ఉగ్రవాదానికి మతానికి సంబంధం లేదన్నారు. ఈ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు సర్దార్, షరీఫ్, భాష, కుథాన్, ఇస్మాయిల్, రజాక్, కుమార్, సబీర్ తదితరులు పాల్గొన్నారు.

తాళ్లపూడిలో నిరసన తెలుపుతున్న ముస్లిములు

ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - కొవ్వూరు

రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యను తక్షణమే పరిష్కరించలా చర్యలు తీసుకోవాలని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ జోనల్ అధ్యక్షులు డిఎంఆర్.రాజు అన్నారు. నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆదేశం మేరకు సోమవారం కొవ్వూరు ఆర్‌టిసి డిపో గ్యారేజ్‌లో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ సభ్యులు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జోనల్ అధ్యక్షులు డిఎమ్ఆర్.రాజు మాట్లాడుతూ ఆర్‌టిసి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలన్నారు. తక్షణమే వన్ బార్ 19 సర్క్యులర్‌ను అమలు చేయాలన్నారు. పాత పద్ధతిలోనే వైద్య విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ కార్యదర్శి ఎస్‌డి.ముఖర్జీ, రీజనల్ అధ్యక్షులు సిహెచ్ఎస్.రాజు, డిపో సెక్రటరీ శివకుమార్, సిసిఎస్ డెలిగేట్, ఎం.శ్రీనివాసరావు, జి.జ్యోతి, టిబి.దేవి, ఎం.శ్రీనివాసరావు, పిఎస్.ప్రకాష్, జి.గాంధీ, విఆర్.శేఖర్, వికెఎం.స్వామి, ఎంఎస్.వాసు, ఎ.శివ కుమార్ పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్షల్లో కూర్చున్న ఆర్‌టిసి సిబ్బంది

19 నుంచి పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జిల్లాలోని అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో పదో తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులకు మే 19 నుంచి 28 వరకూ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నామని జిల్లా పాఠశాల విద్యా శాఖాధికారి కంది వాసుదేవరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పరీక్ష ఫీజు, ఎన్ఆర్ డేటాను ఆన్‌లైన్‌లో మార్చి 30 లోగా చెల్లించాలన్నారు. రూ.50 అపరాధ రుసుముతో మే 1 నుంఇచ మే 18లోగా చెల్లించొచ్చన్నారు. పరీక్ష ఫీజు చెల్లింపు గడువు తేదీలు ఎట్టి పరిస్థితుల్లోనూ పొడిగించబడవని స్పష్టం చేశారు. విద్యార్థులు, హెచ్ఎంలు ఈ విషయాన్ని గుర్తించాలన్నారు.

జులై 5న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి - కొవ్వూరు

మే 10న జరగాల్సిన జాతీయ లోక్ అదాలత్ జులై 5వ తేదీకి మార్పు చేసినట్టు కొవ్వూరు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, 9వ అదనపు జిల్లా జడ్జి ఎం.అనురాధ తెలిపారు. సోమవారం కొవ్వూరు కోర్టు ఆవరణలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జాతీయ లోక్ అదాలత్‌ను జులై 5వ తేదీకి మార్చినట్టు ఎతలిపారు. ఈ విషయన్ని న్యాయవాదులు, కక్షి దారులు గమనిం చాలన్నారు. కేసులను రాజీ చేసుకుందుకు జులై 5న సిద్ధం కావాలన్నారు.

ఉత్సాహంగా వేసవి శిబిరాలు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో వేసవి శిక్షణా శిబిరాలు ఉత్సాహంగా సాగుతున్నాయి. వివిధ స్వచ్ఛంద సంస్థలు, గ్రంథాలయాల్లో చిన్నారులకు ఈ వేసవి శిబిరాలను నిర్వహిస్తున్నారు. వివిధ అంశాల్లో శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థులు ఉత్సాహంగా ఈ శిబిరాల్లో పాల్గొంటున్నారు.

రాజమహేంద్రవరం : రాజమహేంద్రి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా కోళ్ల వీరాస్వామి కళ్యాణ మండపంలో జరుగుతున్న ఉచిత వేసవి శిక్షణా తరగతుల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారని లైబ్రేరియన్ పి.శ్రీదేవి తెలిపారు సోమవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 21వ వార్డ్ ఇన్‌ఛార్జి కొమ్మ శ్రీనివాసు, గంగరాజు డైరీ మిల్క్ అధినేత నిమ్మలపూడి గోవిందు, ఇన్నీసుపేట కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కోళ్ళ అచ్యుతరామారావు పాల్గొన్నారు. తొలుత సరస్వతీ దేవి చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. నిమ్మలపూడి గోవిందు మాట్లాడుతూ శిక్షణా తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. లైఫ్ స్కిల్స్, హ్యాండ్ క్రాఫ్ట్, పుస్తక పఠనం, లలిత సంగీతం తరగతులు నిర్వహించారు. గ్రంథాలయ సంస్థ మాజీ కార్యదర్శి మారిసెట్టి సత్యనారయణని ట్రస్టు సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఎం.రమేష్, ఎం.మాధవి, సిహెచ్.సత్యనారాయణ, కామిరెడ్డి వెంకటరమణ, అల్లు రవి, బొడ్డు శ్రీనివాసు, పి.కృష్ణ, ఆదిరెడ్డి శ్రీనివాసు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

సీతంపేట శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా తరగతులకు ఎబి.కృష్ణశర్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పుస్తకాలు చదివి వాటిలో అంశాలను ఆకలింపు చేసుకోవాలన్నారు. సెల్ ఫోన్‌కు దూరంగా ఉండాలన్నారు. ఆటపాటల్లో పాల్గొని వేసవి సెలవులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయ ఇన్‌ఛార్జి అధికారి ఎం.వీరలింగం, గ్రంథాలయ సిబ్బంది డి.రాజు, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చాగల్లు : మండలంలోని చంద్రవరం శాఖ గ్రంథాలయంలో సోమవారం నుంచి వేసవి విజ్ఞాన తరగ తులు ప్రారంభించారు. గ్రంథాలయ అధికారి కె.సుమన్ కుమార్ మాట్లాడుతూ గ్రంథాలయంలో గల వివిధ రకాల పుస్తకాలను చదువుకోవడానికి, వివిధ రకాల సృజనాత్మక పోటీల్లో పాల్గొని, విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి రోజూ ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ఈ శిబిరాన్ని నిర్వహిస్తామన్నారు. రిసోర్స్ పర్సన్ గా కాసాని వెంకటేశ్వరరావు వ్యవహరించారు.

దేవరపల్లి : యర్నగూడెం శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు వేసవి శిక్షణా శిబిరాన్ని సోమవారం ప్రారం భించారు. రాయడం, చదవడం, మాట్లాడడం, చిత్రలేఖనం, చెస్, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాల్లో 40 రోజుల పాటు విద్యార్థులకు శిక్షణ ఇస్తామని గ్రంథాలయ అధికారి అనిత తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి నాయ కులు బొల్లిన విజయభాస్కర్ హాజరై మాట్లాడారు. ఈ అవకా శాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థుల తల్లితండ్రులు పిల్లలను ఈ కార్యక్రమాలకు హాజరయ్యేలా చూడాలన్నారు. శిక్షణ పూర్తి అయిన తరువాత బహుమతులు, సర్టిఫికెట్లను అందిస్తారన్నారు. పారిశ్రామికవేత్త, టిడిపి నాయ కులు పెన్మెత్స సుబ్బరాజు తనవంతు సహకారం అందిస్తానని తెలిపారని భాస్కర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు యాదాల కిషోర్, పాలూరి వెంకటచరిత, బాలాజీ రీడర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

తాళ్లపూడి : విద్యార్థుల్లో పుస్తక పఠనం, విజ్ఞానాన్ని పెంపొందించడానికి వేసవి సెలవుల్లో ఆయా శాఖా గ్రంథాలయాల్లో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన తరగతులను ప్రతి విద్యార్థి ఉపయోగించుకోవాలని రిటైర్డ్ ఎంఇఒ సిహెచ్.ఆంజనేయులు అన్నారు. స్థానిక శాఖా గ్రంథాల యంలో సోమవారం నుంచి ప్రారంభమైన విజ్ఞాన తరగ తులకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మరో అతిథి ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు సెలవుల్లోనే కాకుండా అన్ని రోజుల్లోనూ గ్రంథాలయాలను సందర్శిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకుడు నరేష్, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గోపాలపురం : విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా గ్రంథాలయాల ద్వారా విజ్ఞానాన్ని పెంచు కోవాలని ఎంఇఒలు జి.శ్రీనివాసరావు, ఎ.మహేశ్వరరావు సూచించారు. సోమవారం గోపాలపురం శాఖా గ్రంథాల యంలో వేసవి శిక్షణా శిబిరం లైబ్రేరియన్ వెజ్జు సత్యనారా యణ అధ్యక్షతన ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎంఇఒలు మాట్లాడారు. విలువైన సమయాన్ని టీవీలు, సెల్‌ఫోన్లతో వృథా చేయకుండా గ్రంథాలయాలకు రావాలన్నారు. కథలు, కథనాలు, సృజనాత్మక కత్యాలు నేర్చుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు సప్ప సత్యనారాయణ, తప్పెట్ల సరిత, రిసోర్స్ పర్సన్ కొయ్య నాగరాజు పాల్గొన్నారు.

కొవ్వూరు : వేసవిలో చిన్నారులు నీడ పట్టునే ఉంటూ విజ్ఞానాన్ని అలవర్చుకునే విధంగా ఆటపాటలతో నీతి కథలు అలవరుస్తూ, వేసవి విజ్ఞాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని కొవ్వూరు మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్ అన్నారు. సోమవారం కొవ్వూరు గ్రంథాలయ శాఖ కార్యాలయంలో వేసవి విజ్ఞాన సదస్సులను కమిషనర్ నాగేంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞానాన్ని పెంచుకునేందుకు విజ్ఞాన సదస్సులు దోహదపడతాయన్నారు. ఈ అవకాశాన్ని చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ రామకిషోర్, సంస్కృత పాఠశాల విశ్రాంతపు ప్రధానోపాధ్యాయులు గోవర్ధనపు శ్రీనివాస్‌మూర్తి, చిన్నారులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరంలోని శిబిరంలో విద్యార్థులు

పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు

ప్రజాశక్తి - చాగల్లు

వైసిపిలో పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని ఆ పార్టీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎంఎల్ఎ తలారి వెంకట్రావు అన్నారు. వైసిపి మండల కమిటీ సమావేశం సోమవారం శ్రీకష్ణదేవరాయలు కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తలారి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అమలుకాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. ప్రభుత్వం భూమి ఎకరం 99 పైసలకు అనునాయులకు కట్టబెడుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, మోసపూరిత విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతుందన్నారు. ఎలాంటి కేసులు పెట్టినా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఇస్తామని తెలిపారు. ఈ సమావేశంలో వైసిపి మండల అధ్యక్షుడు మట్ట వెంకట్రావు. మాజీ అధ్యక్షుడు చెల్లింకుల దుర్గా మల్లేశ్వరరావు నాయకులు గంద్రోతు సురేంద్రకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి జుట్టా ఏడుకొండలు, జాయింట్ సెక్రటరీ జాలెం వెంకట్రావు, ముప్పిడి మహాలక్ష్మి, ఎ.గోపి, ఐ.వీర్రాజు, డి.రాజారావు పాల్గొన్నారు.

వైసిపి జిల్లా నాయకులకు సన్మానం

ప్రజాశక్తి - తాళ్లపూడి

వైసిపి జిల్లా నూతన కమిటీలో తాళ్లపూడి మండలం నుంచి ఎంపికైన నాయకులను జిల్లా ప్రచార కమిటీ మాజీ అధ్యక్షులు తోట రామకృష్ణ పెద్దేవంలోని తన ఇంటి వద్ద సోమవారం ఘనంగా సత్కరించారు. వైసిపి జిల్లా ఉపాధ్యక్షునిగా పోచవరం గ్రామానికి చెందిన కాకర్ల వెంకటేశ్వరరావు, జిల్లా యాక్టివ్ కార్యదర్శిగా తాళ్లపూడికి చెందిన ఒంబోలు పోసిబాబు, మండల కమిటీ నూతన అధ్యక్షునిగా రావూరుపాడుకు చెందిన కొలిశెట్టి నాగేశ్వరరావు ఎంపికయ్యారు. వీరిని సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తోట మాట్లాడుతూ నూతన కమిటీలో తాళ్లపూడి మండలం నుండి ముగ్గురు నాయకులకు అవకాశం కల్పించడం పట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్.వేణుగోపాలకృష్ణ, మాజీ ఎంఎల్ఎ తలారి వెంకట్రావుకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో జగనన్న ప్రభుత్వం మళ్లీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.దొరబాబు, సిహెచ్.వెంకటస్వామి, టి.సుబ్బారావు, బి.సుబ్బారావు, కాపు సంఘం మండల అధ్యక్షులు నామ ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

తాగు నీటి సమస్య లేకుండా చూడాలి

కడియం : మండలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒ కె.రమేష్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ, సచివాలయ కార్యదర్శులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామాల్లో పైప్ లైన్లకు మరమ్మతులు ఉంటే వెంటనే చేయించాలన్నారు. చేతి పంపులు సక్రమంగా పనిచేసేలా చూడాలన్నారు. ముఖ్య కూడళ్ల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన యాప్‌లలో సమాచారాన్ని ఎప్పటికప్పుడు సకాలంలో అందించాలని, 15వ ఆర్థిక సంఘం నిధులు కూడా పంచాయతీలకు జమ కాబడుతున్నందున పంచాయతీ తీర్మానాల ఆమోదం మేరకు ఆయా పనులను చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎఒ సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శులు రూప్‌చంద్, శ్రీనివాస్‌రెడ్డి, ఎ.శ్రీనివాసరావు, వెంకటలక్ష్మి, ఆర్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తంటికొండ టిడిపి అధ్యక్షునిగా వెంకటపతి

గోకవరం : మండలంలోని తంటికొండ గ్రామానికి నాగం వెంకటపతి టిడిపి గ్రామ అధ్యక్షునిగా రెండోసారి నియమితులయ్యారు. ఆయన గ్రామ విద్యా కమిటీ చైర్మన్‌గాను విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటపతి మాట్లాడుతూ తనకు ఈ పదవిని కట్టబెట్టిన ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూకు, టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

ఫైలేరియా బాధితులకు కిట్ల పంపిణీ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఉండ్రాజవరం పిహెచ్‌సిలో సోమవారం ఫైలేరియా బాధితులకు మార్బిడిటి మేనేజ్‌మెంట్ కిట్లను అందించామని వైద్యాధికారి డాక్టర్ ఆర్ఎస్ఎస్‌వి.ప్రసాద్ తెలిపారు. టబ్‌లు, టవళ్లు, మగ్గులు, సబ్బులు, ఆయింట్‌మెంట్లతో కూడిన కిట్లను ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి చేతుల మీదుగా పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఫైలేరియా బాధితులకు పలు విషయాల్లో అవగాహన కల్పించారు. ఆరోగ్య పర్యవేక్షకులు జిన్నూరి శ్రీనివాస్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం.సుబ్రహ్మణ్యం, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశాలు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



స్వర్ణాంధ్రలో డొక్కా సీతమ్మ వర్థంతి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఆంధ్రుల అన్నపూర్ణ, నిత్య అన్నదానానికి ప్రతీకగా నిలిచిన డొక్కా సీతమ్మ వర్ధంతిని స్వర్ణాంధ్రలో సోమవారం నిర్వహించారు. స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాజమహేంద్రవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ ఫాతంశెట్టి శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. డొక్కా సీతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు డాక్టర్ గుబ్బల రాంబాబు మాట్లాడారు. ఆంధ్రుల అన్నపూర్ణగా కొలిచే డొక్కా సీతమ్మ స్ఫూర్తితో స్వర్ణాంధ్ర సేవా సంస్థ నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. ప్రపంచంలో మరెక్కడలేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక చోట్ల నిత్య అన్నదానం జరగడానికి డొక్కా సీతమ్మ స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. అవసరార్థుల కోసం అన్నదానం చేయడం స్వర్ణాంధ్ర 27 ఏళ్లగా నిరంతరాయంగా కొనసాగిస్తుందన్నారు. పలు సేవా సంస్థలు స్వర్ణాంధ్ర నిత్య అన్నదాన సేవలను గుర్తించి డొక్కా సీతమ్మ పేరున అనేక అవార్డులు బహుకరించడం పట్ల రాంబాబు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూలే సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకులు నయనాల కృష్ణారావు, పెయింటింగ్ కాంట్రాక్టర్ అసోసియేషన్ నాయకులు జి.చిట్టిబాబు, స్వర్ణాంధ్ర సిబ్బంది మీరాకుమారి, దివ్య, శేఖరు, హరిప్రసాద్, కొండలరావు, హరికృష్ణ, టైలరింగ్ శిక్షణ విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు



డొక్కా సీతమ్మకు నివాళులర్పిస్తున్న శ్రీనివాసరెడ్డి, రాంబాబు తదితరులు

మ్యాగ్న హాస్పిటల్ వద్ద ఉద్రిక్తత

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

మాగ్న మదర్ అండ్ చైల్డ్ హాస్పిటల్ వద్ద సోమవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఓ పసికందు వైద్యం పట్ల ఆస్పత్రి యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించిందంటూ కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. తమ చిన్నారిని విగత జీవిగా మార్చి మరో ఆస్పత్రికి తరలిస్తున్నారంటూ అంబులెన్స్‌ను అడ్డుకుని ఆస్పత్రి ఎదుట రోడ్డుపై ఆందోళన చేపట్టారు. ఆస్పత్రి యాజమాన్యం ద్వారా సమాచారం తెలుసుకున్న వన్‌టౌన్ సిఐ మురళీకృష్ణ, ఎస్ఐ కేశవరావు ఘటనా స్థలానికి చేరుకుని ఆందోళన చేస్తున్న వారిని అడ్డుకున్నారు. దీంతో ఆ చిన్నారిని జిఎస్ఎల్ ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. సీతానగరం ఉండేశ్వరపురానికి చెందిన టి.గంగ కాన్పు కోసం ఈ నెల 26న ఆస్పత్రిలో చేరింది. మరుసటి రోజు రాత్రి 11.30 గంటలకు కాన్పు జరిగింది. ఈ కాన్పులో బాబు జన్మించాడు. అయితే బాబు ఆరోగ్య పరిస్థితి బాగాలేదని ఐసియులో పెట్టినట్లు వైద్యులు తమకు చెప్పారని గంగ భర్త శేఖర్ తెలిపారు. రెండ్రోజులుగా వైద్యం నిమిత్తం రూ.62,500 బిల్లు వేశారని, సోమవారం ఉదయం బాబు పరిస్థితి విషమంగా ఉందని, బాబును జిఎస్ఆల్ ఆస్పత్రికి తరలిస్తే మెరుగైన వైద్యం లభిస్తుందని మ్యాగ్న హాస్పిటల్ వైద్యులు తెలిపారన్నారు. హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ వికాస్ కుమార్‌ను వివరణ కోరగా బాబు జన్మించినప్పటి నుంచి ఆరోగ్య పరిస్థితి క్రిటికల్‌గా ఉండటంతో వెంటిలేటర్‌పై చికిత్స అందించామని తెలిపారు. ఈ విషయమై తల్లిదండ్రులకు అవగాహన కల్పించామన్నారు. కాన్పునకు సంబంధించి మందులకు మినహా ట్రీట్‌మెంట్‌కు తమకు నగదు చెల్లించలేదని తెలిపారు.

నేరాలు ఘోరాలు

గాయపడిన యువకుని మృతి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువకుని ఆరోగ్యం విషమించి ఆదివారం అర్ధరాత్రి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని అన్నంపల్లి టోల్ ప్లాజా వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు యువకులు గాయపడగా వారిలో అయినవిల్లి మండలం శంకరాయగూడెంకు చెందిన ఉందుర్తి బాలబాలాజీ(22) కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పోందుతున్నాడు. అతని ఆరోగ్యం క్షీణించడంతో ఆదివారం రాత్రి మృతి చెందాడు. ఈ మేరకు ఎస్ఐ డి.జ్వాలాసాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

హత్య కేసులో యావజ్జీవ శిక్ష

ప్రజాశక్తి-కాకినాడ

ఒక హత్య కేసులో ముద్దాయికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ సోమవారం స్థానిక నాలుగో అదనపు జిల్లా జడ్జి ఎం.హరినారాయణ తీర్పు వెలువరించారు. కాకినాడ టూ టౌన్ పోలీసులు తెలిపిన వివరాలివి. 2022లో మెయిన్ రోడ్డులోని ఎస్ఆర్ గ్రాండ్ హోటల్ రూమ్‌లో కాత్రేనికోన మండలం పల్లాం గ్రామానికి చెందిన పాలేపు కాసుబాబు (23)ను అదే గ్రామానికే చెందిన మల్లాడి రవికాసు మద్యం సీసా పగుల గొట్టి పొడిచి హత్య చేశాడు. మృతుని సోదరుడు ఇచ్చిన ఫిర్యాదుపై కాకినాడ రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి పోలీసులు విచారణ చేపట్టారు. నేరం రుజువు కావడంతో అదనపు జిల్లా జడ్జి ఎం.హరి నారాయణ ముద్దాయికి యావజ్జీవ జైలు శిక్షతోపాటు, రూ.పది వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.

కాకినాడలో ఎలక్ట్రిక్ బైక్ దగ్ధం

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడలోని వైఎస్ఆర్ ఫ్లయ్ ఓవర్‌పై సోమవారం ఎలక్ట్రిక్ బైక్‌లో ఆకస్మికంగా మంటలు చెలరేగి దగ్ధమైంది. దీంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. వెంటనే స్పందించిన ట్రాఫిక్ సిఐ ఎస్.రమేష్, సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఫైర్ సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకుని మంటలను ఆర్పేశారు. ఈ బైకుకు సంబంధించిన వారెవరకూ అక్కడ లేరని, బైకుకు కనీసం నెంబర్ కూడా లేదని ట్రాఫిక్ సిఐ తెలిపారు. ఘటనా స్థలాన్ని రెండో పట్టణ పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేశారు. బైకు ఎవరిది? అనే దానిపై ఆరా తీస్తున్నారు. చోరీకి గురైన బైకుగా పోలీసులు అనుమానిస్తున్నారు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన ట్రాఫిక్ పోలీస్ సిఐ ఎన్.రమేష్, సిబ్బందిని, ఫైర్ సిబ్బందిని ఎస్‌పి జి.బిందు మాధవ్ అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

ప్రజాశక్తి-తాళ్లరేవు

కోరంగి పంచాయితీ ఓల్డ్ అయ్యప్ప స్వామి గుడి సమీపంలో జాతీయ రహదారి 216పై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలయ్యాయి. నెక్కంటి రొయ్యల కంపెనీ నుంచి మట్లపాలెం వెళుతున్న ఆటో కుక్క అడ్డుగా రావడంతో రోడ్డు పక్కనున్న రెయిలింగ్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో ఐదుగురు మహిళలకు గాయాలు కాగా ఒక మహిళకు తలకు తీవ్ర గాయం అయింది. ఆటో డ్రైవర్‌కు ఎడమ చేయికి తీవ్ర గాయం అయింది. కోరంగి పోలీసులు, స్థానికులు హుటాహుటిన 108లో వారిని తాళ్లరేవు సిహెచ్‌సికి తరలించారు.

ఉగ్ర దాడిని నిరసిస్తూ ర్యాలీ

ప్రజాశక్తి - యానాం

ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దానిని రూపుమాపాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.దుర్గాప్రసాద్ అన్నారు. కాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ సోమవారం రాత్రి యానాం పట్టణంలో ప్రజాసంఘాలు, సిఐటియు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మృతులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొంతు రాంబాబు, తాళ్లూరి శ్రీనివాసరావు, దాసరి రాజు, కె.మధుబాబు, సబ్బతి రాంబాబు, నూకాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మేడేను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - యానాం

మే 1న సిఐటియు నిర్వహించే మేడే కార్యక్రమాలలో కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని సిఐటీయు జిల్లా అధ్యక్షుడు జి.దుర్గాప్రసాద్ కోరారు. యానాంలోని ఉన్న ప్రజా సంఘాల ముఖ్య నాయకులతో టాక్సి స్టాండ్ వద్ద సోమవారం సమావేశం నిర్వహించారు. మే ఒకటో తేదీన ఉదయం జండా ఆవిష్కరణ అనంతరం యానాం నల్లచెరువు వద్ద నుంచి ప్రదర్శనగా పిల్లారాయ స్ట్రీట్ మీదగా పాత బస్టాండ్ వరకు ప్రదర్శన చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యానాం భవననిర్మాణ కార్మిక సంఘం నాయకులు చంటి, చిన్ని రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సబ్బతి రాంబాబు, తిరుకోటి శ్రీనివాసరావు, దాసరి రాజు, లారీ వర్కర్స్ యూనియన్ నాయకులు గిడ్ల యేసు, తాళ్లూరు శ్రీనివాసరావు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు భైరవమూర్తి, గూడ్స్ ఆటో యూనియన్ నాయకులు యాదల శ్రీనివాసరావు, ఎం.దుర్గాప్రసాద్, టాక్సీ స్టాండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న ప్రజాసంఘాల ముఖ్య నాయకులు

వికలాంగ విద్యార్థుల విజయం స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ఇటీవల విడుదలైన పదోతరగతి పరీక్షల్లో వికలాంగ విద్యార్థులు సాధించిన విజయం స్ఫూర్తిదాయకమని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో ఉత్తమ మార్కులు సాధించిన వికలాంగ విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలలో 126 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 88.86 శాతం విజయాన్ని నమోదు చేశారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించి మొదటి స్థానంలో నిలిచిన రాజమండ్రి రూరల్ మండలానికి సంబంధించి సాటిలైట్ సిటీ పాఠశాల విద్యార్థి చిరంజీవి శివశంకర్, రాజమండ్రి అర్బన్ మండలానికి చెందిన నవ్యశ్రీ, తాళ్లపూడి అన్నదేవరపేటకు చెందిన ఆకుల లావణ్యలక్ష్మి, తదితరులను అభినందించారు. భవిష్యత్తులో మరింత బాగా రాణించాలని ఆకాంక్షించారు. ఇటీవల జరిగిన ప్రత్యేక అవసరాలు కలిగిన వారి రాష్ట్ర స్థాయి ఆటల పోటీలో జిల్లాకు చెందిన పలువురు విద్యార్థులు సత్తా చాటారన్నారు. రాజమహేంద్రవరం రూరల్ ధవళేశ్వరం భవిత కేంద్రం విద్యార్థి సోను ప్రదీప్ రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీల్లో పాల్గొని బంగారు పతకాన్ని సాధించారన్నారు. గంధం అర్జున్, ఆర్.జోషి, కె.శకుంతల, ఎం.అభి వివిధ విభాగాల్లో ద్వితీయ స్థానాలను సాధించి రజిత పతకాలు పొందారన్నారు. సాయి షణ్ముఖ పరుగు పోటీల్లో తృతీయ స్థానాన్ని పొంది కాంస్య పతకాన్ని సాధించారనీ కలెక్టర్ తెలిపారు. జిల్లా నుంచి పాల్గొన్న ఆరుగురు విద్యార్థులు 6 పతకాలు సాధించి రాష్ట్రస్థాయిలో జిల్లాని ముందు వరసలో ఉంచారన్నారు. జిల్లాలో ప్రత్యేక అవసరాలు కల 145 మంది విద్యార్థుల లో 126 మంది ఉత్తీర్ణులై 86. 89 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎస్ఎస్ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్ సుభాషిణి తెలిపారు..

వికలాంగ విద్యార్థినిని అభినందిస్తున్న కలెక్టర్ పి.ప్రశాంతి

30న పాలిసెట్ ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి-కాకినాడ

రాష్ట్రవ్యాప్తంగా పాలిసెట్- 2025 ఎంట్రన్స్ పరీక్ష ఈ నెల 30న 11 గంటల నుంచి ఒంటి గంట వరకు నిర్వహిస్తామని ఆంధ్రా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ నల్లి జనార్ధనరావు తెలిపారు. విద్యార్థులు గంట ముందే తమకు నిర్ధేశించిన పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, 11 గంటల తర్వాత ఆలస్యంగా వచ్చిన వారికి పరీక్ష రాయడానికి అనుమతి ఉండదని తెలిపారు. విద్యార్థులు హాల్‌టికెట్‌తో పాటు పెన్, పెన్సిల్, రబ్బరు తెచ్చుకోవాలన్నారు. ఫీజు ఫెయిల్యూర్, రిఫండ్ లేదా ఇతర కారణాల వల్ల హాల్ టికెట్ జనరేట్ కాకుంటే అభ్యర్థులు 29 ఏప్రిల్ 2025 వరకూ కాకినాడ జగన్నాథపురంలో ఉన్న ఆంధ్రా పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ సెంటర్‌ను సంప్రదించా లన్నారు. హాల్ టికెట్ జనరేట్ కాలేని విద్యార్థులు రిజిస్టర్ చేసిన అప్లికేషన్ ప్రింటౌట్, ఫీజు ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులు రూ.100, ఇతరులు రూ.400, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు సమర్పించి హాల్ టికెట్ పొంది 2025 ఏప్రిల్ 30న జరిగే పోలిసెట్ 2025 పరీక్షలో హాజరు కావచ్చన్నారు.

సమర్థులకే పదవులు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

సమర్థులైన నాయకులకే పదవులు లభిస్తాయని ఉండ్రాజవరం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ మాచినేని మధు అన్నారు. టిడిపి నిడదవోలు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో టిడిపి మండల అధ్యక్షునిగా వరుసగా నాలుగో సారి ఎన్నికైన సింహాద్రి రామకృష్ణను యూనియన్ సభ్యులు సోమవారం కలిశారు. పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు కేదారి, పులుపు సుబ్రహ్మణ్యం, సెక్రటరీలు యిర్రి సుబ్బారావు, ఆళ్ల వెంకన్న, క్లస్టర్ ఇన్‌ఛార్జులు ముళ్లపూడి పాండు రంగ, వెలిచేటి ప్రసాద్, ఎం.రిషిధర్, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

మైనార్టీల రుణాలకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-కాకినాడ

సబ్సిడీతో కూడిన రుణాల కోసం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన మైనారిటీ వర్గాల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఇడి ఎం.సునీల్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎపి స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఔత్సాహికులైన మైనారిటీ (ముస్లిములు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్శీలు)లకు వివిధ బ్యాంకుల ద్వారా సబ్సిడీతో కూడిన రుణాల కోసం అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 21 ఏళ్ల నుంచి 55 ఏళ్ల లోపు వయసు ఉండాని, అభ్యర్థులు రైస్ కార్డు, ఆధార్ కార్డు, కుల ధవీకరణ పత్రం, ఆదాయ ధవీకరణ పత్రాలతో దగ్గరలోని మీ సేవా లేదా ఇంటర్నెట్ సెంటర్‌లో వెబ్ సైట్ https://apobmms.apcfss.inలో నమోదు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రింట్‌తో పాటు రైస్ కార్డు, ఆధార్ కార్డు, కుల ధవీకరణ పత్రం, ఆదాయ ధవీకరణ పత్రాలతో మండలం, మున్సిపాలిటీ, కార్పొరేషన్‌లో సమర్పించి, అక్కడ నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని సూచించారు. ఇతర వివరాలకు తమ కార్యాలయ ఫోన్ నెంబర్ 08842351483లో సంప్రదించాలన్నారు.

రత్నగిరి కొండపై రాష్ట్ర ఉప సభాపతి రఘురామ కృష్ణంరాజు

అన్నవరంలో డిప్యూటీ స్పీకర్ రఘురామ

ప్రజాశక్తి-శంఖవరం

అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు అన్నవరం సత్యనారాయణ స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నవరం కొండపైకి వచ్చిన సందర్భంగా ఆయనకు దేవస్థానం అధికారులు ఆలయ లాంచనాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన పూజలు చేశారు. అన్నవరం దేవస్థానం ఆలయ అధికారులు డివిఎస్.కృష్ణారావు, కె.కొండలరావు ఇఒ సిసి బిఎస్ఎన్ రాజు పాల్గొన్నారు,

తుని మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఏకగ్రీవం

ప్రజాశక్తి-తుని

తుని మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ సోమవారం నిర్వహించింది. టిడిపికి చెందిన నార్ల భువనేశ్వరి సుందరి చైర్మన్‌గా, ఆచంట సురేష్ వైస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తుని మున్సిపాలిటీ పరిధిలో 30 మంది కౌన్సిలర్లు ఉండగా టిడిపికి చెందిన 17 మంది కౌన్సిలర్లు ఎన్నికలకు హాజరుకాగా వైసిపికి చెందిన కౌన్సిలర్లు ఎన్నికలకు హాజరు కాలేదు. ఎన్నికల అధికారి రవికుమార్ ఎన్నికల ప్రక్రియను సాగించారు. 26వ వార్డుకు చెందిన కౌన్సిలర్ కె.రూపాదేవి చైర్మన్ అభ్యర్థిగా నార్ల భువనేశ్వరి సుందరిని ప్రతిపాదించగా, 28వ కౌన్సిలర్ చింతకాయల భారతి వైస్ చైర్మన్‌గా ఆచంట సురేష్‌ను ప్రతిపాదించారు. వీరిని సభ్యులందరూ ఆమోదించడంతో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. ఎన్నికల పరిశీలికుడుగా జిల్లా డిప్యూటీ కలెక్టర్ రాహుల్ మీనా హాజరయ్యారు. చైర్మన్, వైస్ చైర్మన్‌తో ఎన్నికల అధికారి ప్రమాణం చేయించారు. నూతనంగా నియమితులైన చైర్మన్, వైస్ చైర్మన్‌లకు ప్రభుత్వ విప్, తుని ఎంఎల్‌ఎ యనమల దివ్య శుభాకాంక్షలు తెలిపారు.

భువనేశ్వరికి ఎన్నికల పత్రం అందజేస్తున్న అధికారులు

7 నుంచి మున్సిపల్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - పెద్దాపురం

చిరకాలంగా తమ సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు చేసినా ప్రభుత్వం స్పందించనందున మే 7 నుంచి మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె చేస్తున్నట్టు మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు తెలిపారు. సోమవారం ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ కెవి.పద్మావతికికి వారు సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం కోసం అనేక ఆందోళనలు, పోరాటాలు చేసినా ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమన్నారు. మే 7లోగా సమస్యలు పరిష్కరించకపోతే 7వ తేదీ నుంచి మున్సిపల్ ఇంజినీరింగ్ ఔట్‌సోర్సింగ్ కార్మికులందరూ సమ్మెలో దిగుతారని వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు సుంకర నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, ఉపాధ్యక్షులు సోనియా, కోశాధికారి శ్రీనివాస అయ్యప్ప స్వామి, సుంకర సత్తిరాజు, నామా సూర్య ప్రకాష్ రావ్ (బాలు) పూల ప్రశాంత్, మహపాతిన పాపారావు, వాకాడ భాస్కరరావు పాల్గొన్నారు.

కమిషనర్ పద్మావతికి సమ్మె నోటీసు అందజేస్తున్న కార్మికులు

కాకినాడ జిజిహెచ్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ విఠల్

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ జిజిహెచ్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ ఎంపిఆర్.విఠల్‌కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇప్పటి వరకు సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న డాక్టర్ లావణ్య కుమారి అనారోగ్యం కారణంగా సెలవులో ఉన్న నేపథ్యంలో డాక్టర్ విఠల్ ఇన్‌చార్జ్‌గా ఆసుపత్రి పర్యవేక్షణ చేపట్టారు. ఈ నేపథ్యంలో ఆయనకు పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించారు. దీనిపై పలువురు ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, నగర ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం రోజువారీ పరిశీలన, తనిఖీల్లో భాగంగా సూపరిండెంట్ డాక్టర్ విఠల్ సర్జకల్ వార్డులు, మెడికల్ వార్డులను సందర్శించి అక్కడ రోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, అందుతున్న వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు.

మహారాజశ్రీ 1వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

O.S. No. 34/2025

Between:
1. Chitturi Padmavathi
2. Chitturi Shravani Chowdary ***...Plaintiffs***

AND

D-1: M/s. Shell India Markets Private Ltd., rep. by its General Manager, Regd. Office: 2nd Floor, Campus, 4A, RMZ Millenia Business Park, 143, Dr. MGR Road, Perungudi, Chennai - 600096.

D-2: The State, rep. by its District Collector, East Godavari, Rajamahendravaram.

D-3: The Tahasildar, O/o. Mandal Revenue Office, Seethanagaram, Seethanagaram Mandal. ***...1, 2, 3 Defendants***

పై నెంబరు దావాలో 1, 2, 3 ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 07-5-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి **కవి హనుమంతరావు**
28-4-2025 అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ రాజమహేంద్రవరం గౌరవనీయులైన 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఏ. నెం. 217/2024
మరియు
ఓ.యస్. నెం. 582/2024

పార్టీలు:
రాజా కోటేశ్వరరావు **-పిటీషనరు/వాది**
మరియు
తమనంపూడి గణపతి రెడ్డి **-రెస్పాండెంటు**

తమనంపూడి గణపతిరెడ్డి, (తండ్రి): కనికిరెడ్డి, డోరు నెం. 1-56, అంకాలమ్మ గుడి దగ్గర, రావులపాలెం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.

పై నెంబరు దావా గ్రంథంలో మీరు ఎన్నిసార్లు నోటీసులు పంపించినను మీరు అందుకోనందున కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియచేయడమైనది. పై నెంబరు దావా మీ హాజరుకు గాను పై కోర్టులో ది. 02-05-2025వ సం॥రం తేదీకు వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై కోర్టు ఎదుట **ది. 02-05-2025వ సం॥రం తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ అభ్యంతరములు తెలియపర్చుకోగలరు. లేని యెడల పై దావా మీ పరోక్షమున నిర్ధారింపబడును.

జె.బి.యస్.బాపూజీ
వాది తరపున అడ్వకేట్
రాజమహేంద్రవరం
సెల్: 8309867728

సమావేశంలో మాట్లాడుతున్న విజయ్ కుమార్ రాజు

15 డయాలసిస్ మిషన్ల ఏర్పాటుకు సిద్ధం

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడలో రూ.2 కోట్లతో 15 డయాలసిస్ మిషన్లు ఏర్పాటు చేయడానికి లయన్స్ ఫౌండేషన్ సిద్ధంగా ఉందని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు వి.విజయకుమార్ రాజు తెలిపారు. సోమవారం స్థానిక సూర్యకళా మందిరంలో లయన్స్ క్లబ్ చైర్మన్ డేగల రమేష్ అధ్యక్షతన కాకినాడ డైమండ్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 39 లయన్స్ క్లబ్ నుంచి 550 మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ రాజు మాట్లాడుతూ లయన్స్ సభ్యులు శాశ్వత పథకాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, దానికి అనుగుణంగా ప్రణాళికలకు రూపొందించాలని కోరారు. లయన్స్ జిల్లా గవర్నర్ బాదం బాలకృష్ణ మాట్లాడుతూ 60 ఏళ్ల వేడుకల స్ఫూర్తితో లయన్ సిద్ధాంతాలు, మరిన్ని ప్రజా ప్రయోజకరమైన శాశ్వత పథకాలను చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ ఈశ్వర్ కుమార్, గ్రంధి బాబ్జి, వి.కోటేశ్వరరావు, చిట్నీడి శ్రీనివాస్, ఎం.మంగతాయారు, ఎంఇఆర్ మోహన్ కుమార్, నేరేళ్ల మురళి, డి.రామసుబ్రహ్మణ్యం, పివి.సుబ్బారావు, దంగేటి సతీష్ పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం ఎన్నిక

ప్రజాశక్తి - గోపాలపురం

మండల పరిషత్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ పంచాయత్ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం గోపాలపురం యూనిట్ ఎన్నిక సోమవారం ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షులుగా ఎ.రాజేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా గంజి శాంతి, డి.పతంజలి, సహాయ కార్యదర్శిగా కె.దుర్గాప్రసాద్, ట్రెజరీగా కె.అనిల్‌కుమార్, జిల్లా కౌన్సిలర్లుగా జి.శ్రీనివాసరావు, కెజె.సుధీర్‌కుమార్ ఎన్నికయ్యారు.ఉద్యోగుల సమస్యల పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని నూతన కమిటీ తెలిపింది.

టోల్‌ఫ్రీ నెంబరు ద్వారా అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి - కొవ్వూరు

ప్రతీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరిగే పిజిఆర్ఎస్‌లో అర్జీలను టోల్ ఫ్రీ నెంబరు 1100కి డయల్ చేసి చెప్పొచ్చని ఆర్‌డిఒ రాణి సుస్మిత తెలిపారు. సోమవారం కొవ్వూరు ఆర్‌డిఒ కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో ఆమె పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దరఖాస్తుదారులు స్థానిక తహశీల్దార్ లేదా సచివాలయాల్లోనూ అర్జీలను అందించొచ్చన్నారు. దరఖాస్తుదారులు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో

I.A. No. 10/2024
O.S. No. 105/2021

Between:
Nalamati Krishnakanth ***...Petitioner***
AND
Putta Rama Krishnarao ***...Respondent***

Respondent: Putta Rama Krishnarao, S/o. Padda, age 70 years, D.No. 1-77, Vadlamuru, Kapileswarapuram Mandal.

యిందలి నెంబరు గ్రంథమున యిందలి పిటీషనరు మీపై ఫైనల్ డిక్రీ పాస్ చేయించమని పిటీషను దాఖలు చేసియుండి, మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించియున్నప్పటికిన్నీ ఉద్దేశ్య పూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీరు **ది. 08-5-2025 సం॥ తేదీన ఉదయం 10.30 ని॥లకు** మహారాజశ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరు కావలయును. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

N.S.R.N.CHOWDARY
రామచంద్రపురం Advocate
ది.4-4-25 Kakinada

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు : కాకినాడ

I.A. 561/2025 in O.S. 359/2025

Between:
కొరిపెళ్ళ వెంకట సత్యశ్రీనివాస రావు
...పిటీషనర్ / ప్లెయింటిఫ్
మరియు
నూనె సత్యన్నారాయణ వగైరాలు
...రెస్పాండెంట్లు / డిఫెండెంట్లు

R1 : నూనె సత్యన్నారాయణ, S/o. నరసన్న, వ్యవసాయదారుడు, పాతపంచాయితీ వీధి, గండ్రేడు గ్రామం, పెదపూడి మండలం, పిన్-533344, కాకినాడ జిల్లా.
R2 : గంటా శ్రీను, S/o. వెంకటరాజు, వినాయక దేవాలయం వారి విధీ, గండ్రేడు-533344, పెదపూడి మండలం, కాకినాడ జిల్లా.
R3 : గంటా రాజు, S/o. వెంకటరాజు, పెద్ద రామాలయం వీధి, గండ్రేడు - 533344, పెదపూడి మండలం, కాకినాడ జిల్లా.
R4 : బొడ్డు నారాయణరావు, S/o. లచ్చన్న, పెద్ద రామాలయం వీధి, గండ్రేడు - 533344, పెదపూడి మండలం, కాకినాడ జిల్లా.
R5 : పిల్లి భాస్కరరావు, S/o. భూరయ్య, న్యూకోలనీ,వినాయక దేవాలయం వీధి, గండ్రేడు - 533344, పెదపూడి మండలం, కాకినాడ జిల్లా.
R6 : తెల్లపూడి బాబూరావు, S/o. సూర్యారావు, గౌరీదేవి దేవాలయం వీధి, గండ్రేడు గ్రామం 533344,పెదపూడి మండలం, కాకినాడ జిల్లా.
R7 : మోడిశెట్టి సత్తిబాబు, S/o. శ్రీరాములు, పెద్దపేట దుర్గమ్మ దేవాలయం వారి వీధి, గండ్రేడు గ్రామం - 533344, పెదపూడి మండలం, కాకినాడ జిల్లా.
R8 : నూనె వెంకటరమణ, S/o. వీరన్న చౌదరీ, స్కూల్ బిల్డింగ్ ప్రక్కన, గండ్రేడు గ్రామం - 533344, పెదపూడి మండలం, కాకినాడ జిల్లా.
R9 : మార్ని గంగాధర్, S/o. సత్తయ్య, పెద్ద రామాలయం వీధి, గండ్రేడు - 533344, పెదపూడి మండలం, కాకినాడ జిల్లా.

పైన తెలిపిన 9 మంది రెస్పాండెంట్స్/ ప్రతివాదులు మరియు వీరితో జతకూడియున్న గండ్రేడు గ్రామస్తులు.

పై నెంబరు I.A.No. 561/2025 ను పైన తెలిపిన 9 మంది రెస్పాండెంట్లు/ప్రతివాదులు మరియు వీరితో జత కూడియున్న గండ్రేడు గ్రామస్తులు పైన, వాదిగారైన కొరిపెళ్ళ వెంకట సత్య శ్రీనివాసరావు గారు పెదపూడి మండలం గండ్రేడు గ్రామంలో చేరియున్న 48/1 LP.No.699 లో చేరియున్న 44 సెంట్లు ఆస్తిని గూర్చి రిప్రజెంటేటివ్ కెపాసిటీలో దావా దాఖలు చేయుటకు అనుమతి కోరుచూ దాఖలు చేసి ఉన్నారు. ఇందుపై ఎవరికి ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల పైన తెలిపిన కోర్టులో **ది.6-5-2025 తేదీన ఉదయం గం. 10.30 ని॥లకు** హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పైన తెలిపిన పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియపరచడమైనది.

|| By Court Order ||

కాకర వెంకటేశ్వరరావు, అడ్వకేట్
#12-1-40, జవహర్ వీధి, కాకినాడ.
Ph: 0884-2367503, Cell: 9848314081

'బంగారు కుటుంబం'పై రీ సర్వే

ప్రజాశక్తి - తాళ్లపూడి

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పి4 పథకంలో భాగంగా గుర్తించిన లబ్ధిదారుల డేటాను పున్ణపరిశీలించి ప్రభుత్వానికి అందజేస్తామని మండల స్థాయి అధికారి జోడాల వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ పథకం అమలుకు తాళ్లపూడి మండలంలోని తాడిపూడిని పైలట్ గ్రామంగా ఎంపిక చేశారు. ఈ గ్రామంలో ఇప్పటికే 48 కుటుంబాలను గురించారు. సోమవారం పున్ణపరిశీలన పేరుతో తిరిగి సర్వే నిర్వహించారు. ఈ కుటుంబాలు బంగారు కుటుంబం పథకానికి అర్హులా కాదా అనే విషయాలను గుర్తించి ఈ డేటాను ప్రభుత్వానికి అందజేస్తామని ఇఒపిఆర్‌డి వీరన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి భీమేశ్వరరావు, డిజిటల్ సహాయకుడు సురేష్, జూనియర్ అసిస్టెంట్ విజయ్, మహిళా పోలీస్ బంగారు పాప, వ్యవసాయ సహాయకులు ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

ఆరోగ్యానికి మించిన ఆస్తి మరొకటి లేదు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఆరోగ్యానికి మంచిన ఆస్తి మరొకటి లేదని, ప్రజల ఆరోగ్యానికి, నగరాభివద్ధికి కట్టుబడి ఉన్నామని సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 50వ డివిజన్ లాలా చెరువు సెంటర్‌లో నగర పాలక సంస్థ సాధారణ నిధులు రూ.48 లక్షలతో ఏర్పాటు చేసిన సూర్య నమస్కారాల పార్కును సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. ఆయా ప్రాంతాల్లో వారి అవసరాలకు తగ్గట్టుగా అభివృద్ధి పనులను చేస్తున్నామన్నారు. సూర్య నమస్కారాల పార్కులో ప్రజలు ఆహ్లాదకరంగా గడిపేందుకు అలాగే యోగా నేర్చుకునేలా ఏర్పాటు చేశామన్నారు. పార్కును పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

NAME CHANGE

I, KARNEEDI VENKATESULU (Old Name), S/o. Suryachandra Rao of H.No. 2-203, Pedapati vari Veedhi, George peta, Tallarevu Mandalam, Kakinada District, Andhra Pradesh. I have to changed my name as **KARNIDI VENKATESULU** (New Name). Here after I will be called **KARNIDI VENKATESULU** (New Name).

ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం తగదు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అలసత్వం వహించొద్దని, త్వరితగతిన సమస్యలు పరిష్కరించడంపై దృష్టి సారించాలని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్నరాముడుతో కలిసి ఆమె ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిష్కారం చేసిన ఫిర్యాదులకు సంబంధించిన ఆడిట్‌ను ప్రతి శాఖ తప్పక చేయించాలన్నారు. దీన్ని పెండింగ్ ఉంచరాదన్నారు. కింది స్థాయి ఉద్యోగులు చూపిన పరిష్కారంపై ఫిర్యాదుదారు సంతృప్తి చెందక, పైస్థాయి అధికారి లాగిన్‌కి పంపితే ఫిర్యాదు ఆ మేరకు జిల్లా స్థాయి అధికారులే స్వయంగా పరిష్కరించాలన్నారు. కింది స్థాయి ఉద్యోగులకు తిప్పి పంపరాదన్నారు. అలా చేస్తే ఫిర్యాదుదారునికి పాక్షిక న్యాయం కూడా జరగదన్నారు. లాగిన్‌కి వచ్చిన ఫిర్యాదుపై తప్పక విచారణ చేయాలన్నారు. సదరు విచారణ చేసినట్టుగా సాక్ష్యాలు దగ్గర ఉంచుకోవాలని స్పష్టం చేశారు. విచారణ తేదీ, సమయాన్ని సూచిస్తూ ఫిర్యాదుదారుకు నోటీసు పంపాలని చెప్పారు. విచారణ అనంతరం ఫిర్యాదుపై తీసుకున్న చర్యలను సంబంధిత ఫిర్యాదుదారులకు వాట్సాప్‌లో తెలియజేయాలని, స్వర సందేశం (వాయిస్ మెసేజ్) కూడా పంపాలని చెప్పారు. ఫిర్యాదును మూసివేసినప్పుడు ఎండార్స్‌మెంట్ తప్పక ఇవ్వాలని ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంపై పూర్తి శ్రద్ధ పెట్టాలన్నారు. తగిన సమయం కేటాయించాలని చెప్పారు. ఫిర్యాదుదారునికి సమస్య సంక్లిష్టత తెలియచేస్తే, సమస్య ఏ స్థాయిలో పరిష్కారమవుతుందో, ఎంత సమయం పడుతుందో వారు అర్థం చేసుకుంటారని తెలిపారు. సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో మొత్తం 189 అర్జీలు స్వీకరించామన్నారు. అందులో రెవెన్యూ 93, పంచాయతీ రాజ్ 23, పోలీస్ 18, ఇతర శాఖలకు సంబంధించి 51 ఫిర్యాదులు ఉన్నాయన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రశాంతి, జెసిచిన్నరాముడు

ప్రకటన

కీ॥శే॥ **మొల్లేటి సూరమ్మ** (లేటు)

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం మండలం, ఠానేలంక పంచాయతీ, డోర్ నెం. 4-32/బి కాపురస్తురాలు మొల్లేటి సూరమ్మ (లేటు), భర్త: సుబ్రహ్మణ్యం (లేటు)ల మనమడు మొల్లేటి బాల సుబ్రహ్మణ్యం వ్రాయించి ఇచ్చిన ప్రకటన.

నా నానమ్మ **మొల్లేటి సూరమ్మ (లేటు)** ఠానేలంక పంచాయతీ పరిధిలోని సొంత ఇంటి వద్ద ది. 30-06-2003 సం॥లో మరణించారు. వీరి మరణం నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.

ఇట్లు: **మొల్లేటి బాల సుబ్రహ్మణ్యం**
తండ్రి: భాస్కరరావు (లేటు), డోర్ నెం. 1-2,
పల్లవారిపాలెం పంచాయతీ, ఠానేలంక బాడవ, ముమ్మిడివరం మండలం,
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 98497 20569